

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....


# వన్ నేషన్


RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 291 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 1-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## మాదీ భరోసా!

**- మీ పెట్టుబడులకు సురక్షితమైన గమ్యస్థానం తెలంగాణ - గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ 700 ఎకరాల్లోనే.. - ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నాం - సీఐఐ ప్రతినిధుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి - పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు టామ్‌కామ్‌దే బాధ్యత - శక్తి శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్):తెలంగాణలో తాము నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ.. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ కన్నా ఎన్నో రెట్లు గొప్పగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గిఫ్ట్ సిటీ 700 ఎకరాల్లో మాత్రమే ఉందని, తాము భారత్ ఫ్యూచర్ సిటీని 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. పెట్టుబడులకు తెలంగాణ సురక్షితమైన గమ్యం అని, వ్యాపారులు ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టే పెట్టుబడులకు ప్రభుత్వం రక్షణగా ఉంటుందని, అడిగిన దానికంటే ఎక్కువ సహకారం అందిస్తామని చెప్పారు. ఎంత పెట్టుబడి పెడతారు, ఎంత మందికి ఉద్యోగాలు కల్పిస్తారో చెబితేమిగతాదంతా తామే చూసుకుంటామన్నారు. శుక్రవారం భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) నార్తర్న్ రీజియన్ కౌన్సిల్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిందని, రాజ్యాంగాన్ని రూపొందించి స్వేచ్ఛా వాణిజ్య ఆర్థిక వ్యవస్థను తీసుకొచ్చిందని తెలిపారు. ఆర్థిక సంస్కరణల వల్లనే దేశం నేడు ప్రపంచ స్థాయికి ఎదిగిందన్నారు. లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్‌పీజీ)

4లో



## రూ.84 వేల కోట్లతో సాగర మథనం

**- సంద్రంలో చమురు, సహజవాయు నిక్షేపాల వేట - 2030-31 దాకా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పొడిగింపు - ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర**

న్యూఢిల్లీ, జులై 31 (వన్‌నేషన్): పశ్చిమాసియాలో యుద్ధంతో చమురు సంక్షోభం ఏర్పడ్డ నేపథ్యంలో దిగుమతులపై ఆధారపడడం తగ్గించి.. దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు సముద్ర అంతర్భాగాల్లో చమురు, సహజవాయువుల అన్వేషణపై కేంద్రం దృష్టి సారించింది. ఈమేరకు.. రూ.84,084 కోట్లతో చేపట్టనున్న 'సముద్ర మంథన్' పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ప్రధాన మంత్రి మోదీ అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలో సమావేశమైన కేంద్ర క్యాబినెట్ దీంతోపాటు పలు కీలక పథకాలకు అంగీకారం తెలిపింది.

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని రూ.3.15 లక్షల కోట్ల అంచనా వ్యయంతో మరో ఐదేళ్లపాలు పొడిగించాలని నిర్ణయించింది. సవరించిన ఖేలో ఇండియా పథకానికి రూ.29 వేల కోట్లు, ప్రధానమంత్రి సూర్యసరోవర్ యోజనకు రూ.5,070 కోట్లు కేటాయించేందుకు అంగీకారం తెలిపింది.

ఇందులో.. సముద్ర మంథన్ పథకానికి కేటాయించిన రూ.84,084 కోట్లలో రూ.43,200 కోట్లను వచ్చే ఐదేళ్లలో 'డీప్ సీ డ్రిల్లింగ్'కు (అంటే సముద్రంలోని లోతైన, అత్యంత లోతైన ప్రాంతాల్లో తవ్వకాలకు) ఉపయోగించనున్నారు.

## టీడీఆర్ నిబంధనలపై బిల్డర్ల ఆందోళన

**ప్రభుత్వానికి ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ విన్నపం..**



హైదరాబాద్ /జులై 31 /వన్ నేషన్ : టీడీఆర్ మార్కెట్ విలువల అమలు మరియు భవన నిర్మాణ అనుమతుల పోర్టల్ లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని కోరుతూ ఉప్పల్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ బిల్డర్స్ అసోసియేష న్ అధ్యక్షులు ఆకుల సత్య నారాయణ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ జే.టి. విద్యాసాగర్, అసోసియేషన్ సభ్యులు మోహన్ రావు, పి.ఏ.ఎస్.మూర్తి తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు భవన నిర్మాణ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను జయేష్ రంజన్ దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధానంగా, 2026 జూన్ 4వ తేదీకి ముందు భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తులు సమర్పించిన ప్పటికీ, ప్రస్తుతం అధికారు లు సవరించిన మార్కెట్ విలువల ఆధారంగా టీడీఆ ర్ మొత్తాలను లెక్కిస్తూ అదనపు చెల్లింపులు (షార్ట్‌ఫాల్) కోరుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే భవన నిర్మాణ అనుమతులు పొంది, అన్ని ఫీజులు చెల్లిం చి, జీఓ ఎంఎస్ నంబర్ 168 ప్రకారం 10 శాతం మార్టిగేజ్ ప్రక్రియ పూర్తి చేసిన బిల్డర్లు సైతం ఇబ్బందులు పడుతున్నారని ప్రతినిధులు తెలిపారు. జీఓ ఎంఎస్ నంబర్ 95 ప్రకారం అదనపు ఫ్లోర్లు, సెట్‌బ్యాక్ మినహాయింపుల కోసం సవరించిన దరఖాస్తులు సమర్పించేందుకు ప్రయత్నిస్తుంటే, ఆ పోర్టల్ వాటిని స్వీకరించడం లేదని, దీని వల్ల పనులు నిలిచిపోయా యని వారు పేర్కొన్నారు. జీఓ 95 అమలులో ఉన్న సందిగ్ధతను తొలగించి, రాష్ట్రవ్యాప్తం గా ఉన్న జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల అధికారుల కు ఏకరీతి మార్గదర్శకాలను జారీ చేయాలని విజ్ఞప్తి చేశా రు. ప్రతినిధుల వినతిని సాను కూలంగా స్వీకరించిన ప్రత్యే క ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఈ అంశంపై సంబం ధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, తగిన పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ నేడే టేకాఫ్

**- 10.45 గంటలకు ప్రత్యేక విమానంలో మోదీ రాక - ఎయిర్‌పోర్టులో గవర్నర్, ముఖ్యమంత్రి ఆహ్వానం - థింసా, కూచిపూడి నృత్యాలతో ఘన స్వాగతం - 2.30 గంటల పాటు అక్కడ ఉండనున్న మోదీ - 17,900 కోట్ల బహుళ అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభం**



న్యూఢిల్లీ, జులై 31 (వన్‌నేషన్): ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు తెచ్చిన అద్భుతం... భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ ఘట్టానికి సర్వం సిద్ధమైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం ఎయిర్‌పోర్టును ఘనంగా ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. అనంతరం ప్యాసింజర్ టెర్మినల్ భవనాన్ని ఆయన పరిశీలిస్తారు. భోగాపురం వేదికగా రూ.17,900 కోట్ల విలువైన బహుళ అభివృద్ధికార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రధాని రెండున్నర గంటల పాటు భోగాపురంలో ఉంటారు. అనంతరం కర్ణాటకకు బయలుదేరి వెళతారు. ఈ మేరకు ప్రధాని పర్యటన వివరాలను ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసింది. ఆయన ఉదయం 10.45 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురం ఎయిర్‌పోర్టులో దిగుతారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలుకుతారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.


9948222240

# డా. పెరుక రాజుకు "సినారె సాహితీ పురస్కారం-2026"



హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్): జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత, ప్రముఖ కవి, రచయిత, బహుభాషావేత్త డా. సి. నారాయణరెడ్డి (సినారె) జయంతిని పురస్కరించుకుని కళా సేవా సమితి, తెలంగాణ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు "సినారె సాహితీ పురస్కారం-2026" ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు, బహుభాషావేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ డా. పెరుక రాజు అసాధారణ సాహిత్య ప్రతిభకు, సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా సాహిత్య రంగానికి అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా సినారె సాహితీ పురస్కారం--2026ఎంపిక చేశారు. సినారె జయంతి సందర్భంగా తెలంగాణ సారస్వత కళా పరిషత్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని డా. పెరుక రాజు ప్రదానం చేశారు. రైతు కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగిన డా. పెరుక రాజు ప్రస్తుతం భారత సైన్యంలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్‌గా సేవలందిస్తున్నారు.

# మైగిఫ్ట్ ఆత్మీయ సత్కారం



భాగ్యనగరం, జులై 31 (వన్‌నేషన్): కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం అందుకున్న అనంతరం తొలిసారిగా భారత జాతీయ పుస్తక న్యాస్ (చీదీ) దక్షిణ ప్రాంత అధికారి డా. పత్తిపాక మోహన్‌ను మైగిఫ్ట్ రూపశిల్పి, బహుభాషావేత్త, ఆర్మీ జూనియర్ అధికారి, రచయిత డా. పెరుక రాజు ఓ సాహిత్య కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డా. పెరుక రాజు తన తాజా సాహిత్య సంపుటాలు అవ్వ కథల సంపుటి, సాగు భారతీయ భాషల అనువాద కథల సంకలనాన్ని డా. మోహన్‌కు బహూకరించారు. సత్కారానికి స్పందించిన డా. పత్తిపాక మోహన్, మన మధ్యలో ఈ సత్కారమా అంటూ ఆనందం వ్యక్తం చేస్తూ డా పెరుక రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటల రచయిత నందు తదితరులు పాల్గొన్నారు. సాహిత్య సేవతో పాటు మైగిఫ్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక సేవలను విశేషంగా అందిస్తున్న డా పెరుక రాజు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ కార్పొరేటర్

## కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



ఎల్బీనగర్, జులై 31 (వన్‌నేషన్): వనస్థలిపురం డివిజన్లో అభ్యుదయ కాలనీలో పాకలపాటి అప్పలరాజు అకాల మరణం బాధాకరం..వారికి పూలమాలవేసి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులను మాజీ తాజా కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, యాదగిరిగుట్ట బోర్డు మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్, మరియు అభ్యుదయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ గంగిరెడ్డి,బాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది - డాక్టర్ మాచాని సోమనాథ్



ఎమ్మిగనూరు, జులై 31 (వన్‌నేషన్): విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, రాష్ట్ర టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాచాని సోమనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు ప్రతి సంవత్సరం మాదిరే ఈ సంవత్సరం కూడా పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముందుగా కీ. శే పద్మశ్రీ మాచాని సోమప్పకీ. శే మాచాని రామన్న చిత్రపటాలకు నివాళులర్పించారు .ఈ సందర్భంగా డాక్టర్ మాచాని సోమనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది అని, పేద విద్యార్థుల కళ్లలో ఉన్న కలలు కొన్నిసార్లు పరిస్థితుల భారంతో మసకబారిపోతాయి. అలాంటి కలలకు వెలుగునిచ్చే ప్రయత్నమే పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు ఒక కొత్త ఆశ, ఒక కొత్త దారిని చూపించడానికి ప్రయత్నం చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పద్మశ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ తరపున సుమారు 2000 మంది ఎమ్మిగనూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు సుమారు 30 లక్షల రూపాయల విలువగల పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. విద్యే విజయానికి మార్గం అనే నమ్మకంతో, నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారి విద్యాభివృద్ధికి తోడ్పడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ చిన్న సహాయం, వారి జీవితంలో పెద్ద మార్పుకు ఆరంభం కావాలని కోరుకుంటూ... విద్యార్థుల విజయమే మన సమాజానికి నిజమైన గర్వకారణం. ఈ సేవా కార్యక్రమం ద్వారా అనేక మంది విద్యార్థులు ప్రోత్సాహం పొందుతూ, తమ లక్ష్యాలను చేరుకునే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాము అని ఆయన పేర్కొన్నారు.

## నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్ భారత్ డైనమిక్స్ లిమిటెడ్

# కంచన్ బాగ్ CISF " ఆయుర్వేదంపై అవగాహన



ఎల్బీనగర్, జులై 31 (వన్‌నేషన్): ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు న్యూఢిల్లీలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేదిక్ సైన్సెస్ (CCRAS) మార్గదర్శకాలకు అనుగుణంగా, హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ రీసెర్చ్ (NIIMH), జులై 31, 2026న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ కంచన్‌బాగ్‌లోని CISF విభాగంలో "ఆరోగ్యంలో ఆయుర్వేద ఆధారిత జీవనశైలి ప్రాముఖ్యత" అనే అంశంపై ఒక ప్రత్యేక ప్రజా అవగాహన ఉపన్యాసాన్ని విజయవంతంగా నిర్వహిం చింది. భద్రతా దళాల అధికారులు, జవాన్లు, వారి కుటుంబాలు తమ దైనందిన జీవితంలో ఆయుర్వేద సూత్రాలను అవలం బించడం సహజంగా ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ముఖ్య వక్తగా, ఇన్‌స్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ డాక్టర్ జి.పి. ప్రసాద్, దైనందిన జీవితం, కాలానుగుణ దినచర్య, సమతుల్య ఆహారం, ఆయుర్వేదం ద్వారా వ్యాధుల నివారణ, ఆరోగ్య ప్రచారం గురించి వివరించారు. ఉప న్యాసం అనంతరం జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఎన్ఐఐఎంహెచ్ (NIIMH) కు చెందిన డా. జి.పి. ప్రసాద్ పాల్గొన్నారు. పి. ప్రసాద్ మరియు డా. సంతోష్ మానే (పరిశోధన అధికారి) హాజరైన సైనికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంబంధిత సందేహాలను నివృత్తి చేశారు. అలాగే, సంస్థకు చెందిన శ్రీ కె. శ్రీనివాస రావు (లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్) సమాచార విద్యా సామగ్రిని (IEC మెటీరియల్) పంపిణీ చేశారు. పర్యావ రణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో, సిఐఎస్ఎఫ్ (CISF) క్యాంపస్‌లోని తోట కోసం వివిధ మూలికలు, ఔషధ మొక్కలను విరాళంగా అందించారు. ఈ సంద ర్భంగా, సిఐఎస్ఎఫ్ (CISF) కు చెందిన సీనియర్ కమాండెంట్ శ్రీ సుచిత్ త్యాగి, అసిస్టెంట్ కమాండెంట్ పి సుభాష్, ఇన్స్పెక్టర్లు బిఎస్ మీనా ,డిఎస్ కళ్యాణ్, సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఇతర సీనియర్ అధికారులు, సైనికులు ఉత్సాహంగా పాల్గొని, ఎన్ఐఐఎంహెచ్ (NIIMH) చేపట్టిన ఈ ఆరోగ్య ప్రోత్సాహక కార్యక్రమాన్ని అభినందించి, తమ జీవనశైలిలో ఆయుర్వేదాన్ని స్వీకరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# ఎల్బీనగర్‌లో నూతనంగా ప్రారంభమైన ప్రిన్స్ క్యాఫెటీరియా



ఎల్బీనగర్, జులై 31 (వన్‌నేషన్): క్రికెట్ అభిమా నులు, కుటుంబాలు, ఫుడ్ ప్రియుల కోసం మరో ప్రత్యేక ఆకర్షణ అందుబాటులోకి వచ్చింది. ఎల్బీనగర్‌లోని బ్యాట్స్ ఒ బైట్స్ ప్రాంగణంలో ప్రిన్స్ క్యాఫెటీరియా శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం బంధుమిత్రులు, ఆహ్వానితుల సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా నిర్వాహకుడు షేక్ ఇజర్ మాట్లాడుతూ, రుచికరమైన ఆహార పదార్థాలు, చల్లటి పానీయాలతో పాటు డ్రైవ్-ఇన్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ప్రిన్స్ క్యాఫెటీరియాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నలుపు--బంగారు (బ్లాక్ అండ్ గోల్డ్) థీమ్‌తో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన ఈ క్యాఫెటీరియాలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రశాంతంగా సమయం గడుపుతూ నాణ్యమైన ఆహారాన్ని ఆస్వాదించవచ్చని చెప్పారు.

వివిధ రకాల అల్పాహారాలు, భోజన పదార్థాలు, చల్లటి పానీయాలు అందుబాటులో ఉండటంతో పాటు క్రికెట్ ఆడుతూ లేదా వీక్షిస్తూ డ్రైవ్-ఇన్ అనుభూతిని పొందేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం, ఉత్తమ సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ఈ కొత్త అనుభూతిని ఆస్వాదించాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఈబాల్ సాహెబ్, షేక్ సల్మాన్, షేక్ సోయల్, షేక్ సాయల్, షేక్ సాహెబ్ తదితరులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. "రుచికరమైన ఆహారం -- ఆహ్లాదకరమైన వాతావరణం -- క్రికెట్ సందడి... ఇవన్నీ ఒకేచోట అందించే ప్రిన్స్ క్యాఫెటీరియాకు అందరికీ హృదయపూర్వక స్వాగతం అని నిర్వాహకుడు షేక్ ఇజర్ తెలిపారు.

# నకిలి ధ్రువపత్రాలతో మోసం: బిల్డర్ అరెస్ట్...



మేడిపల్లి, జులై 31 (వన్‌నేషన్): ప్రభుత్వ అనుమతి పత్రాల ను ఫోర్జరీ చేసి, అధికారుల ను తప్పుదోవ పట్టించిన ఘటన లో ఒక బిల్డర్‌ను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించా రు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు.కేసు వివరాల్లోకి వెళ్తే మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సువిని ఇన్ఫ్రా దెవలపర్స్ ప్రైవేట్ లిమిటె డ్ కంపెనీ ప్రతినిధి చింతల ఉపేందర్ రెడ్డి అనే వ్యక్తి ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని చేపట్టారు.ఈ భవనానికి విద్యుత్ శాఖ నుంచి ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కావాలం టే, నిబంధనల ప్రకారం స్థానిక సంస్థ జారీ చేసిన 'ఆక్యుపెన్సీ సర్టిఫికేట్' (OC) తప్పని సరి. ఈ క్రమం లో, సదరు బిల్డర్ అసలైన సర్టిఫికేట్ పొందే బదులు, నకిలీ ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ను సృష్టించి విద్యుత్ శాఖ కు సమర్పించారు. ఫిర్యాదు తో బయటపడిన బాగోతం బిల్డర్ సమర్పించిన పత్రాల పై అనుమానం వచ్చిన ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఏడీఈ (ADE) ఆ పత్రాలను క్షుణ్ణంగాపరిశీలించారు. పోలీసుల చర్య ఫిర్యాదు ను స్వీకరించిన మేడిపల్లి పోలీసులు, కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.చింతల ఉపేందర్ రెడ్డి నకిలీ పత్రాలను సృష్టిం చినట్లు ప్రాథమిక విచారణ లో వెల్లడి కావడంతో,అతడి ని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులోహాజరు పరచ గా,న్యాయస్థానం రిమాండ్ కు ఆదేశించింది. ఈ కేసులో ఫోర్జరీ పత్రాల తయారీ వెనుక ఎవరిహస్తం ఉంది? ఇంకా ఎవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యా ప్తు చేస్తున్నారు. గతంలో నాగ చంద్ర రెసిడెన్సీలో ప్లాట్ యజమానులు అర కోర వసతులు ఉన్నాయని ఇదే బిల్డర్ విషయంలో అపార్ట్మెంట్ వాసులు సుమారు 30 కుటుంబాలు అపార్ట్మెంట్ ముందు నిరస నలు తెలిపారు.

# నాగోలులోని సెంట్ జాన్సన్ స్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ



ఎల్బీనగర్ ప్రతినిధి, జూలై 31౦(వన్ నేషన్): నూతన విద్యార్థి క్యాబినెట్‌కు బాధ్యతల అప్పగింత.. సేవాభావం, క్రమశిక్షణతో ముందుకు సాగాలని నాగోల్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, సేవాభావాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో సెంట్ జాన్సన్ స్కూల్‌లో శుక్రవారం ఇన్వెస్టిచర్ సెరిమనీని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మమతారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు, సాష్‌లు అందజేసి బాధ్యతల ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు మార్చ్‌పాస్ట్ నిర్వహించి అతిథులకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్కూల్ క్యాబినెట్‌లో ఎన్నికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు వివిధ హౌస్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, ప్రిఫెక్ట్‌లకు బాధ్యతల గుర్తింపుగా బ్యాడ్జీలు, సాష్‌లు అలంకరించారు. అనంతరం నూతన నాయకత్వ బృందం బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని, పాఠశాల ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్ సిఐ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ "నాయకత్వం అనేది హోదా కాదు.. బాధ్యత. నిజమైన నాయకుడు తన మాటలతో కాకుండా తన ఆచరణతోనే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాడు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, అంకితభావంతో పనిచేసే వ్యక్తికే సమాజంలో గౌరవం లభిస్తుంది. విద్యార్థులు చిన్నప్పటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించగలరు" అని పేర్కొన్నారు.

పాఠశాలలో ప్రతి విద్యార్థి తన బాధ్యతను గుర్తించి జట్టు స్ఫూర్తితో ముందుకు సాగాలని, నాయకత్వం అనేది అందరినీ కలుపుకొని ముందుకు తీసుకెళ్లే సామర్థ్యమని వివరించారు. ఎస్సై శివ నాగ ప్రసాద్ మాట్లాడుతూ ఇన్వెస్టిచర్ సెరిమనీ విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను వెలికితీసే ముఖ్యమైన కార్యక్రమమని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థుల్లో క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి- ఎమ్మెల్యే బీవీ

**- అమరావతి ఛాంపియన్‌షిప్ - 2026**

**నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు ప్రారంభం**



ఎమ్మిగనూరు, జులై 31 (వన్‌నేషన్): విద్యార్థుల్లో క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్ -- 2026లో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ స్థాయి అండర్-17 , అండర్-23 ఎంపిక పోటీలను ఎమ్మిగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు మరియు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇటువంటి ఎంపిక పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలను కల్పిస్తాయని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలకు ఎంపికై తమ ప్రతిభను చాటుకోవాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించి నియోజకవర్గానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు , క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ఈ కార్యక్రమంలో నందవరం మండలం హాలహర్వి గ్రామానికి చెందిన మొగలి వెంకటరామ్ రెడ్డి జాతీయ స్థాయి మరియు ఇండియన్ అథ్లెటిక్స్ సిరీస్ & ఛాంపియన్‌షిప్స్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొని 800 మీటర్లు మరియు 1500 మీటర్ల పరుగు పందేలలో పతకాలు సాధించినందుకు, ఆయన కోచ్ మల్లికార్జున ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు ఇలాంటి కోచ్‌ల సేవలు ఎంతో ప్రేరణనిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కురవ మల్లయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు మహేష్, మండల పార్టీ కన్వీనర్ కేటీ వెంకటేష్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు రామకృష్ణ నాయుడు , టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరసప్ప, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ దోమ భీమేష్, టిడిపి జిల్లా నాయకులు బందే నవాజ్ , ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్): సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి ఎనుముల గీతారెడ్డి.

# పదవి విరమణ శుభాకాంక్షలు



హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్): స్థానిక ఏపీఎస్ఆర్టీసీ లో కె వెంకటేష్ అప్ప కండక్టర్ మరియు ఆర్ శరణప్ప మెకానిక్లు పదవీ విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ఆంజనేయులు ఏఎంఏఫ్ గారు అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో గంగన్న, ఎం శ్రీనివాసులు, ఎస్ఎం రఫీ, ముస్తాక్ అహ్మద్, శ్రీరాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంజనేయులు ఏఎంఏఫ్ మాట్లాడుతూ ఇరువురు సాధు జంతువులు అలాంటివారు అని ఎప్పుడూ వీళ్లకి కోపం రాదని ఈ విధంగా నడుచుకుంటే ఏపీఎస్ఆర్టీసీ ప్రయాణికులకు మంచి సౌకర్యాన్ని అందించవచ్చు అని కొనిఆడారు. శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మద్దూరు యూనిటీ. అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎం రఫీ మరియు కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం శ్రీనివాసులు కార్యదర్శి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫలక్ నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒపెన్ డిగ్రీ ప్రవేశాలకు ఆహ్వానం

హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలక్ నుమా అధ్యయన కేంద్రం (కోడ్-221) లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.ప్రవీణ్ కుమార్, అధ్యయన కేంద్రం సమన్వయకర్త ప్రొఫెసర్ ఎ.డేవిడ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం లో బి.ఎ, బి.కాం మరియు బి.ఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. దీనికి అర్హత ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూల్ ఇంటర్ (టాస్), పాలిటెక్నిక్ డిప్లొమా, ఐ.టిఐ(10+2), వొకేషనల్ లేదా సమాన అర్హత కలిగిన వారు డిగ్రీ చదువడానికి అర్హులని పేర్కొన్నారు. వికలాంగులు, ట్రాన్స్ జెండర్ మరియు ఆదివాసీలకు ప్రత్యేక రాయితీ కల్పించడం విశేషమని తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఫలక్ నుమా అధ్యయన కేంద్రమును సంప్రదించాలని, దరఖాస్తు చేసుకోవడానికి చివరితేది 7-8-2026 అని సూచించారు. మరింత సమాచారం కోసం 7382929821, 8309569136 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొందాలి

**- సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య - జెడ్పీహెచ్ఎస్ కొమ్మాయిగూడెం లో అవగాహన సదస్సు**




యాదాద్రి జిల్లా : రామన్నపేట జూలై 31, (వన్ నేషన్): విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పొంది ఉండాలని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని కొమ్మాయిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సేవ అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రవణ్ కుమార్, ప్యానల్ అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు బాల కార్మిక చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, ప్రాథమిక విధులు, బాలల రక్షణ, బాలల హక్కులు, సేఫ్ టచ్ అన్‌సేఫ్ టచ్ తదితర అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ, విద్య ప్రాధాన్యత చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ సభ్యుడు కానుగంటి శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, సఫియా బేగం, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తరతరాలుగా నర్సరీ రంగంలో విశ్వసనీయ సేవలు...

**గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాలో శ్రీ వెంకటరమణ ఆంజనేయ నర్సరీకి విశేష ఆదరణ**



హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్): తరతరాలుగా నర్సరీ రంగంలో సేవలందిస్తున్న శ్రీ వెంకటరమణ ఆంజనేయ నర్సరీ అండ్ గార్డెన్ సర్వీసెస్, గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా-2026లో ఏర్పాటు చేసిన స్టాల్‌కు ప్రకృతి ప్రేమికుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. షంషాబాద్‌లో 6 ఎకరాలు, మాదాపూర్‌లో 2 ఎకరాల విస్తీర్ణంలో నర్సరీలను నిర్వహిస్తూ నాణ్యమైన అలంకరణ, పండ్ల మొక్కలు, ల్యాండ్‌స్కేపింగ్ సేవలు అందిస్తున్నట్లు సంస్థ యజమాని తెలిపారు. మొక్కలను స్వయంగా పరిశీలించి నచ్చిన వాటిని సహేతుకమైన ధరలకు కొనుగోలు చేయాలని, వర్షాకాలం మొక్కలు నాటేందుకు అనువైన సమయమని ఆయన ప్రకృతి ప్రేమికులకు పిలుపునిచ్చారు. గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా ముగిసేలోపు ప్రతి ఒక్కరూ తమ స్టాల్‌ను సందర్శించాలని కోరారు.

# గ్రీన్ లైఫ్‌స్టైల్‌కు కొత్త నిర్వచనం

## - గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళాలో గార్డెన్ వరల్డ్ సంచలనం - రూ.5 లక్షల విలువైన 35 ఏళ్ల అరుదైన సైకాస్ మొక్కతో ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటున్న నవీన్ రెడ్డి జెట్టి

**హైదరాబాద్, జూలై 31 (వన్‌నేషన్):** ప్రకృతిని ఇంటింటికీ చేరవేసే సంకల్పంతో ముందుకు సాగుతున్న గార్డెన్ వరల్డ్ శ్రీ లక్ష్మీ గణపతి గార్డెన్స్, శ్రీ లక్ష్మీ గణపతి అగ్రో ఏజెన్సీస్ గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా--2026లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరుగుతున్న ఈ ప్రతిష్ఠాత్మక నర్సరీ మేళాలో దేశ, విదేశాల నుంచి సేకరించిన అరుదైన






మొక్కలు, అత్యాధునిక గార్డెన్ డెకర్ ఉత్పత్తులు, ప్రీమియం సిరామిక్ ప్లాంటర్లతో ఏర్పాటు చేసిన గార్డెన్ వరల్డ్ స్టాల్ సందర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. సంస్థ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ రెడ్డి జెట్టి మాట్లాడుతూ, “ఒక మొక్కను బహుమతిగా ఇవ్వండి... ప్రకృతిని కాపాడండి” అనే సందేశంతో ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు తమ సంస్థ కృషి చేస్తోందన్నారు. ఈ మేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 35 సంవత్సరాల వయస్సు కలిగిన అరుదైన సైకాస్ రెవోలుటా కలెక్టర్ ప్లాంట్ విలువ సుమారు రూ.5 లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. ఇలాంటి అరుదైన మొక్కలు అత్యంత పరిమిత సంఖ్యలో మాత్రమే లభిస్తాయని, మొక్కల సేకరణను అభిరుచిగా మార్చుకున్న వారికి ఇవి విలువైన సంపదగా నిలుస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు విలువ చేసే అరుదైన కలెక్టర్ ప్లాంట్లు కూడా తమ వద్ద అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

చైనా, థాయ్‌లాండ్, వియత్నాం వంటి దేశాల నుంచి దిగుమతి చేసిన అరుదైన ఆర్నమెంటల్ ప్లాంట్స్, ఫోలియేజ్ కలెక్షన్స్, బోన్సాయ్ మొక్కలు, ఇండోర్ మరియు అవుట్‌డోర్ ప్లాంట్స్, ప్రీమియం సిరామిక్ ప్లాంటర్స్, ఫైబర్ ప్లాంటర్స్, గార్డెన్ డెకరేషన్ ఉత్పత్తులు, ల్యాండ్‌స్కేపింగ్‌కు అవసరమైన విభిన్న రకాల వస్తువులు ఒకే వేదికపై అందుబాటులో ఉండటం సందర్శకులను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం వర్షాకాలం మొక్కలు నాటేందుకు అత్యంత అనుకూల సమయమని, గ్రాండ్ ఇండియన్ నర్సరీ మేళా మరో మూడు రోజులు మాత్రమే కొనసాగనున్నందున ఈ అరుదైన అవకాశాన్ని ప్రతి ప్రకృతి ప్రేమికుడు సద్వినియోగం చేసుకోవాలని నవీన్ రెడ్డి జెట్టి విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి మేళాను సందర్శించి ప్రపంచ స్థాయి అరుదైన మొక్కలను ప్రత్యక్షంగా వీక్షించి, మీ ఇల్లు, కార్యాలయం, ఫార్మ్ హౌస్‌ను మరింత పచ్చదనంతో, ప్రకృతి అందాలతో తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యాలయం: 24-5-109, ఎస్.బి.టి. కాంప్లెక్స్, మగుంట లేఅవుట్ అండర్‌బ్రిడ్జి సమీపంలో, సరస్వతి నగర్, నెల్లూరు -- 524002.నర్సరీ: ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో, పొట్టేపాలెం గ్రామం, నెల్లూరు. సెల్: 98491 87754, 77997 77890.

# ఓటు హక్కు మన బాధ్యత

## పర్వతపూర్‌లో ‘సర్’ ప్రక్రియను పర్యవేక్షించిన తుంగతుర్తి రవి

**మేడిపల్లి/ జూలై 31/వన్ నేషన్ :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమై న ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు ను నమోదు చేసుకోవాలని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. మేడి పల్లి డివిజన్ పరిధిలోని పర్వతపూర్‌లో జరుగుతు న్న ‘స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్’ (సర్ ) కార్యక్రమా న్ని ఆయన స్వయంగా పరి శీలించారు. ఈ సందర్భంగా పర్వతపూర్‌లోని 520 నుండి 526 వరకు ఉన్న పోలింగ్ బూత్‌లలో ఓటరు నమోదు ప్రక్రియ ఎలా సాగు తుందో ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. “ఓటర్ల జాబితా సవరణ అనేది పౌరులందరి బాధ్య త.గడువు తేదీ లోపు అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సరిచూసుకోవా లి. ఏ ఒక్క అర్హత గల ఓట రు కూడా ఈ అవకాశం కోల్పోకూడదు,” అని స్పష్టం చేశారు.ఈ ప్రక్రియలో ఎటు వంటి లోపాలు లేకుండా, త్వరితగతిన దరఖాస్తులను పూర్తి చేయాలని రవి అధికా రులను కోరారు. బూత్ స్థాయి సిబ్బంది, పార్టీ ప్రతినిధులు సమన్వయం తో పనిచేసి, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిం చాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో రమేష్, నాగే ష్, సాయిరాం గౌడ్, అమర్ నాథ్, నటరాజ్, ప్రణయ్‌తో పాటు స్థానిక బీఎల్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టీఆర్పీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా భిమాగోని మహేష్ గౌడ్ నియామకం

## పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా : మహేష్ గౌడ్

**ఎల్బీనగర్, జూలై 31/ వన్ నేషన్ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా భిమాగోని మహేష్ గౌడ్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ అధినేత మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ నియమించారు.తన మీద నమ్మకంతో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు,రాష్ట్ర యువజన అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి నిరంతరం పనిచేస్థానన్నారు.

# జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి: ఏపీడబ్ల్యూజేఎఫ్

**ఎమ్మిగనూరు, జులై 31 (వన్‌నేషన్):** జర్నలిస్టుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా శు క్రవారం ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తహశీల్దార్ కార్యాలయం లో అధికారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఏపీడబాల్యూ జే ఎఫ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గిబ్బన్, తాలూకా అధ్యక్షులు ఎస్ కే షబ్బీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. అలాగే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఏపీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం






కల్పించాలని,వృద్ధాప్య జర్నలిస్టులకు పెన్షన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు జరిగిన వెంటనే స్పందించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చి నెలలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మహాసభలో ప్రభుత్వం, సమాచార శాఖ మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అన్ని డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షులు, గిబ్బన్, దేవేంద్ర మూర్తి,తాలూకా అధ్యక్షులు ఎస్ కే.షబ్బీర్ ఉపాధ్యక్షులు ఎరుకల వెంకటేష్,సెక్రటరీ నాగరాజు నాయుడు శంకర్,ఖలీల్,రాజు విజయ,సోహెల్,సునీల్, రహీమాన్,మోష,సురేంద్ర లక్ష్మన్న,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాతబస్తీ మహంకాళి బోనాలకు ఏర్పాట్లు పూర్తి

## లాల్‌దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళి దేవాలయంలో శిఖర పూజ, ధ్వజారోహణ అమ్మవారికి వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు :నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్

**హైదరాబాద్, జులై 31 (వన్‌నేషన్):** పాతబస్తీలోని చారిత్రాత్యంమైన లాల్?దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళి దేవాలయంలో ఆషాడమాస బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో సంప్రదాయ సిద్దంగా వైభవంగా శాంతియుతవాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం లాల్‌దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళి దేవాలయంలో శిఖర పూజ, ధ్వజారోహణ అమ్మవారికి వేదమంత్రాల నడుమ 118వ వార్షిక బోనాల నవరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ చార్మినార్ జోన్ పాతబస్తీ మహంకాళి బోనాలకు 2 వేల మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు 100 సీసీ కెమెరాలతో పాటు డౌన్ కెమెరాలను ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా పర్యవేక్షించునట్టు ఆయన తెలిపారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, ఆర్అండ్ బి తదితర శాఖలతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. సౌత్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో అదనపు బలగాలతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశామన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఈవ్‌టీజింగ్, చైన్ స్నాచింగ్‌లు, జేబు దొంగతనాలు జరగకుండా క్రైమ్ విభాగం, ‘షీ టీమ్స్’ ద్వారా ప్రత్యేక



నిఘా ఉంచుతున్నామని ఆయన వివరించారు. బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా, సంతోషకరమైన వాతావరణం లో జరిగేలా భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు సంపూర్ణ సహకారం అందించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమాల్లో అదనపు సీపీ సౌత్ రేంజ్ తఫ్సీర్ ఇక్బాల్,చార్మినార్ జోన్ డీసీపీ ఖరే కిరణ్ ప్రభాకర్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ కే. సత్యనారాయణ, ఎండో మెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఫెస్టివల్ చీఫ్ ఆఫీసర్ ఈ.శ్రీనివాస రావు, ఛత్రినాక ఏసీపీ చంద్రశేఖర్, ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్‌రావు, శాలిబండ ఇన్‌స్పెక్టర్ మహేష్ గౌడ్, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కే.వెంకటేష్ , జె.లక్ష్మీనారాయణ గౌడ్, కే. వెంకటేష్, ఎ.మాణిక్ ప్రభు గౌడ్, బంగ్లా రాజు, జి.రాజ్‌కుమార్ యాదవ్, సీర రాజ్‌కుమార్, కె.విష్ణు గౌడ్,బల్వంత్ యాదవ్, తిరుపతి నర్సింగ్ రావు, ఆలయ ట్రస్టీ ప్రధాన కార్యదర్శి జి. అరవింద్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎ.చంద్రకుమార్, ఎ.వినోద్‌కుమార్, శేషనారాయణ, విఠల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదీ భరోసా!

దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయని చెప్పారు. తెలంగాణ బిడ్డ పీవీ నర్సింహారావు ఈ విధానాలు తీసుకొచ్చారన్నారు. వ్యాపారులు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పాలసీ పెరాలసిస్ లేదని, నాయకులెవరైనా, పార్టీ ఏదైనా.. మంచి విధానాలు తీసుకొస్తే వాటిని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత పాలకులు తెచ్చిన కొన్ని మంచి విధానాలను కొనసాగిస్తూనే తాము కొత్త విధానాలను అమలు చేస్తున్నామని, పెట్టుబడిదారులకు అనుమతులు, ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు.

Printed, Published and Owned by K.YOUVARAJ Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: K.YOUVARAJ, RNI No. APTEL/2010/33523, E-mail: onenation014@gmail.com.